

రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రసూన, తదితరులు

రామోజీరావుకు నివాళి

అమీర్‌పేట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఈనాడు దిన పత్రిక వ్యవస్థాపకులు, వ్యాపారవేత్త రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ రామోజీరావు శనివారం తెల్లవారు జామున మృతి చెందడంతో కాట్రగడ్డ ప్రసూన టీడీపీ నేతలతో కలిసి ఎస్‌ఆర్‌నగర్‌లోని తన నివాసంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

● రామోజీరావు అకాల మృతి పట్ల టీపీసీసీ ఉపాధ్యాక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. నీలిమ పార్టీ శ్రేణులతో కలిసి ఫిలింసిటీకి వెళ్లి రామోజీరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. నీలిమ వెంట అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు, శ్రీనివాస రావు, ఎస్.ఎస్ రావు, మిరియాల రాజు, గోదాస్ నవీన్ ఉన్నారు.



బంజారాహిల్స్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- బంజారాహిల్స్, జూన్ 8(ఆంధ్రజ్యోతి)



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

యూసుఫ్‌గూడ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరి చౌరస్తాలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శనివారం కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. వెంకటగిరి, కృష్ణనగర్ బీసీ బ్లాకులకు చెందిన మొత్తం 13 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.1,00,116 చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ధీరజ్, భీమ్ సింగ్, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఐ.నర్సింగ్‌దాస్, నాయకులు ఖైసర్ జహాన్, గీత గౌడ్, మాధవి, అమ్మాజీ, అరుణ, అశోక, ప్రసన్న, నాగరాజు, బొట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

● షేక్‌పేట డివిజన్ వివేకానంద నగర్ కాలనీలో ఎమ్మెల్యే గోపీనాథ్ షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. డివిజన్‌లోని మొత్తం 60 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి రూ.1,00,116 చెక్కులను అందజేశారు.

వర్షాలతో తగ్గిన విద్యుత్ డిమాండ్!

● 86 నుంచి 72 మిలియన్ యూనిట్లకు పడిపోయిన వినియోగం

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): వర్షాలతో గ్రేటర్‌లో రోజు వారీ విద్యుత్ డిమాండ్ 14 మిలియన్ యూనిట్లు తగ్గింది. జూన్ 1వ తేదీన గ్రేటర్‌జోన్‌లో 86 మిలియన్ యూనిట్లుగా నమోదైన విద్యుత్ డిమాండ్ 7 నాటికి 72 మిలియన్ యూనిట్లకు పడిపోయింది. వర్షాల కారణంగా నాలుగురోజులుగా రోజువారీ విద్యుత్ వినియోగం 72-73 మిలియన్ యూనిట్లుగా మాత్రమే నమోదవుతుంది. గ్రేటర్‌లో గత శనివారం(జూన్ 1న) 4,046 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదవగా, శుక్రవారం(జూన్ 7) నాటికి 3,412 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది.

ప్రత్యేక చర్యలు..

భారీవర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. సెక్షన్, డివిజన్లలో అదనపు సిబ్బంది నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పాటు 24గంటలు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసింది. ఫ్యూజ్ ఆఫ్‌కాల్ సిబ్బందితో పాటు ఆపరేషన్ వింగ్ ఏఈ, ఏడీఈ, డీఈలు క్షేత్రస్థాయిలో పర్యటించాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ లైన్లపై చెట్లకొమ్మలు తొలగించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ తీగలు వేస్తున్నారు. విద్యుత్ మరమ్మతులు చేపట్టే సిబ్బంది తప్పనిసరిగా భద్రత సూత్రాలు పాటించాలని, అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహించాలంటూ ఇప్పటికే టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ అధికారులను ఆదేశించారు.

27వేల మంది కార్మికులకు బాండ్ల బకాయిలు చెల్లించాలి

● ఆర్టీసీ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు

హైదరాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో 2013పీఆర్‌సీ బాండ్ల బకాయిలు 27వేల మంది కండక్టర్లు, గ్యారేజీ సిబ్బందికి తక్షణం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. పదేళ్ల క్రితం కార్మికులు బాండ్స్ రూపంలో దాచుకున్న డబ్బులను చెల్లించకుండా జాప్యం చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. కార్మికుల బాండ్ల బకాయిల చెల్లింపుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి గత ఫిబ్రవరి 10న ఆర్టీసీ ఎండీకి రూ.280 కోట్ల చెక్కును అందించినప్పటికీ 4నెలలుగా పెండింగ్‌లో పెట్టారని ఆయన విమర్శించారు. స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమైనందున కార్మికుల కుటుంబాల పిల్లల విద్యా అవసరాలను పరిగణలోకి తీసుకుని బాండ్ల బకాయిలను తక్షణం చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పంజాగుట్ట దోభీఘాట్‌లో వ్యాయామశాలను నిర్మించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడేకు వినతిపత్రం సమర్పిస్తున్న బీఎస్పీ నాయకుడు దొరపల్లి రమేష్
- బంజారాహిల్స్, జూన్ 8(ఆంధ్రజ్యోతి)

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



కళాకారులు నృత్యప్రదర్శన


మాదాపూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీదేవి రాజనాల శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో భాగంగా భామ ప్రవేశం, రుక్మిణి, కొలువైతివ రంగశాయి, గణేశా పంచరత్న, అతినిరుపమా, బృందావన నిలయ్‌హే, నమశివాయుతేయ్, ఒకపరికొకపరి, కృష్ణం కలయసఖి, సంగీత సామ్రాజ్యం, ఇదిగో భద్రాద్రి, మొదలైన అంశాలపై చక్కటి ప్రదర్శనలో అలరించారు.

అన్నమయ్యపురంలో..

పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభారాజు సారధ్యంలో అన్నమయ్య కీర్తనలు ప్రచారంలో భాగంగా శనివారం అన్నమయ్య స్వరార్చన కార్యక్రమంలో భాగంగా శ్వేత శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అందరిని మంత్రముగ్దులను చేసింది. శినేత పవేకవల వాడే. ఇందనిరి అభయంభా, బ్రహ్మమొక్కటే గీతాలపై ధృతి, సాన్వీ, మోక్ష, చక్రుతి, కీర్తన, సహస్ర, జాహ్నవి, హయతి, వైష్ణవి, అక్షయాణి, రిషిగా, మనస్విని, అశ్విని, నక్షత్ర, భవిష్యా, నయిని, హాసిని తమ ప్రదర్శనతో అలరించారు.



అన్నమయ్యభావన వాహిణిలో కూచిపూడి నృత్యప్రదర్శన



రివార్డు, గిఫ్ట్ కూపన్ల పేరుతో సైబర్ వల

● ఏపీకే ఫైల్, సందేశం పంపి నగదు దోపిడీ

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి చైతన్యకు స్టేట్ బ్యాంక్ పేరుతో వాట్సాప్‌లో ఓ సందేశం వచ్చింది. మీ బ్యాంక్ ఖాతాకు ఎస్‌బీఐ రివార్డు రూ.7,250 యాక్టివేట్ అయిందని, ఈ రోజుతో దాని కాలపరిమితి ముగుస్తుందని మెసేజ్ వచ్చింది. రివార్డు కావాలంటే కింద పంపిన లింక్ ద్వారా ఎస్‌బీ రివార్డు యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని, క్లెయిమ్ చేసుకుంటే మీ ఖాతాలో డబ్బు జమ అవుతాయని సందేశంలో ఉంది. తన నెంబర్‌తోపాటు, స్నేహితులు, సహోద్యోగులు ఉన్న వాట్సాప్ గ్రూపులో కూడా ఇదే మెసేజ్ రావడంతో కొంతమేరకు నమ్మకం వచ్చింది. స్నేహితుడు కూడా ఇదే మెసేజ్ పంపడం, మెసేజ్ వచ్చిన నెంబర్ డీపీలో బ్యాంక్ లోగో ఉండడం, చాలా కాలంగా ఎస్‌బీఐ ఖాతా ఉండడంతో రివార్డు నిజమని భావించిన చైతన్య ఏపీకే లింక్‌ను ఓపెన్ చేశాడు. ఎస్‌బీఐని పోలిన వెబ్‌సైట్(ఎస్‌బీఐ రివార్డ్స్) ఓపెన్ కావడంతో, ఖాతా వివరాలు, కార్డు, సీవీవీ వివరాలు నమోదు చేశాడు. కొంతసేపటికి బ్యాంక్ ఖాతా నుంచి డబ్బు విత్‌డ్రా అయినట్లు సందేశాలు రావడంతో మోసపోయానని గ్రహించి, సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సమాచారం చోరీ..

ఓటీపీ, ఓఎల్‌ఎక్స్ మోసాలపై అవగాహన పెరడగంతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో ముందుకు వెళ్తున్నారు. ప్రముఖ బ్యాంక్‌లు, సంస్థలు, ఈ కామర్స్ సైట్ల పేర్లను దీనికోసం వాడుతున్నారు. సిమ్‌లను సేకరించి, వాటికి ప్రముఖ సంస్థలు, బ్యాంక్‌ల లోగోలు, పేర్లు తగిలిస్తున్నారు. పలువురికి రివార్డు, ఆఫర్ కూపన్‌ల పేరుతో లింక్‌లను పంపుతున్నారు. లింక్ ఓపెన్ చేస్తే, దాని ద్వారా ఫోన్‌ను హ్యాక్ చేయడంతోపాటు సమాచారాన్ని కూడా తస్కరిస్తున్నారు. సందేశాలు ఎక్కువ మందికి వెళ్లేలా పలు వాట్సాప్, టెలిగ్రాం గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. ఇది నిజమా? కాదా? అని కూడా నిర్ధారించకుండా కొంతమంది తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు ఇదే సందేశాన్ని ఫార్వర్డ్ చేస్తున్నారు. పంపింది స్నేహితుడే కదా అని, ఓపెన్ చేసిన వారు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు. ఫోన్‌లో ఉన్న సమాచారాన్ని సేకరించిన సైబర్ నేరగాళ్లు, ఖాతా వివరాలు సేకరించి డబ్బు కాజేయడంతో పాటు, సమాచారం, వీడియోలు, ఫొటోలు సేకరించి వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సందేశాలను వెంటనే డిలీట్ చేయాలని సైబర్‌క్రైం అధికారులు, నిపుణులు సూచిస్తున్నారు.



వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన, ఎస్‌బీఐ రివార్డు పేరుతో సందేశం, ఏపీకే ఫైల్

అశోక్‌నగర్ బ్రిడ్జి నాలాలో గుర్తుతెలియని మృతదేహం

కవాడిగూడ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): అశోక్‌నగర్ బ్రిడ్జినాలాలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు దోమలగూడ పోలీసులు శనివారం తెలిపారు. ఎస్‌ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్‌నగర్ బ్రిడ్జి నాలాలో ఓ గుర్తు తెలియని మృతదేహం మురుగు నీటిపై తేలుతున్నట్లు డయల్ 100కు ఫిర్యాదు అందడంతో దోమలగూడ పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహాన్ని స్థానికుల సహాయంతో బయటకు తీశారు. చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి సమాచారం తెలియలేదు. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడు వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని, ఎరుపు రంగు చెక్స్ చొక్కా, ఖాకీ ప్యాంటు, గోధుమ రంగు బెల్టు, నల్ల గడ్డం, మీసాలు, వెనుక వైపు భుజంపై ఒక పుట్టు మచ్చ, ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



సికింద్రాబాద్ నుంచి 19వ భారత్ గౌరవ్ రైలు

● సీనియర్ సిటిజన్స్‌తో ప్రారంభించిన అధికారులు

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రాల యాత్రకు సికింద్రాబాద్ నుంచి ఐఆర్‌సీటీసీ ఏర్పాటు చేసిన 19వ భారత్ గౌరవ్ రైలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి శనివారం ప్రారంభమైంది. దీనిని ప్రయాణికుల్లో సీనియర్లు దినేష్ చుట్కే(75), సతీమణి సాధనా చుట్కే(63) సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపడంతో భారత్‌గౌరవ్ రైలు ప్రయాణం ప్రారంభమైంది. అయోధ్య - కాశీ వెళ్లే ప్రయాణీకుల నుంచి ఈ రైలు ఎంతో ఆదరణ పొందిందని, వంద శాతం పూర్తి ఆక్యుపెన్సీతో బయలుదేరిందని ఐఆర్‌సీటీసీ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ తెలిపారు. దేశంలో ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి భారత్ గౌరవ్ రైళ్లు పెద్దపీట వేస్తున్నాయని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.



రైల్లోకి ప్రవేశిస్తున్న సీనియర్ సిటిజన్లు దినేష్, సాధన

కేంద్రమంత్రివర్గంలో 50 శాతం పదవులు బీసీలకు ఇవ్వాలి

● రాష్ట్రం నుంచి ముగ్గురిని తీసుకోవాలి : ఎంపీ ఆర్.కృష్ణయ్య



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

బర్కత్‌పుర, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఏర్పాటు కానున్న కేంద్రమంత్రివర్గంలో 50 శాతం పదవులు బీసీలకే ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ముగ్గురు బీసీ ఎంపీలను కేంద్రమంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం సంయుక్త ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని, క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రెండు లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని, స్థానికసంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 56 శాతానికి పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీల వెంకటేష్, సి.రాజేందర్, జి.అనంతయ్య, నందగోపాల్, వేముల రామకృష్ణ, ఉదయ్‌నేత, జిల్లపల్లి అంజి, మట్ట జయంతిగౌడ్, హరితిలక్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మార్గ్‌లో కారు పల్టీ

ఖైరతాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ మార్గ్‌లో ఓ కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ మార్గ్‌లో శనివారం ఉదయం (టీఎస్31 ఈ1582) కారు తెలుగుతల్లి చౌరస్తా నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు వెళ్తుండగా ఎన్టీఆర్ గార్డెన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో కారు అదుపుతప్పింది. దీంతో బోల్తా కొట్టగ కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. గాలిబుడగలు తెరుచుకోవడంతో కారులో ఉన్న ఓ మహిళతో పాటు మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు క్రేన్‌తో కారును రోడ్డుపై నుంచి తరలించారు.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

భవనం పైనుంచి పడి మేస్త్రీ మృతి

ఖైరతాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి పడి మేస్త్రీ మృతి చెందాడు. ఖైరతాబాద్‌లో జరిగిన ఈ సంఘనటకు సంబంధించి ఎస్‌ఐ అమర్‌నాథ్ తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ క్వార్టర్స్‌లో జీ ప్లస్ రెండు ఫ్లోర్లుగా ఉన్న ఈ భవనంపై కేశవ రావు అనే వ్యక్తి పైన ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. శనివారం సాయంత్రం 4గంటల సమయంలో ఫినిషింగ్ పనులకోసం వేసిన గోవా కర్రపై నిల్చొని మేస్త్రీ అయ్యప్ప(50) పని చేస్తుండగా వర్షం పడుతుండడంతో జారి కిందపడ్డాడు. అయ్యప్ప తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతిచెందాడని చెప్పారు. ఈవిషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన అయ్యప్ప నగరానికి వచ్చి మేస్త్రీగా పని చేస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని పోలీసులు తెలిపారు.



ఇందిరానగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం

రేపటి నుంచి 13వరకు పీజీఈసెట్ పరీక్షలు

● ఒక్క నిమిషం లేటైనా అనుమతి ఉండదు

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీఈసెట్) పరీక్షలు ఈ నెల 10వ తేదీ నుంచి 13 వరకు జరగనున్నాయి. ఈ సెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షాకేంద్రాలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన లోనికి అనుమతించే ప్రసక్తేలేదని సెట్ కన్వీనర్ డాక్టర్ ఎ.అరుణకుమారి తెలిపారు. పీజీఈసెట్ పరీక్షలు ప్రతిరోజూ సెషన్1లో ఉదయం 10గంటలకు, సెషన్2లో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమవుతాయని, పరీక్ష సమయం కంటే గంటన్నర ముందుగానే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పీజీఈసెట్‌కు 22,712 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో హైదరాబాద్ జోన్ నుంచి 18,300 మంది, వరంగల్ జోన్ నుం చి 4,412మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణేతర అభ్యర్థులు 1,145మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 556 మంది ఆంధ్ర, 257మంది రాయలసీమకు చెందిన వారుండగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 332మంది ఉన్నట్లు కన్వీనర్ తెలిపారు. గత మూడేళ్లుగా పీజీఈసెట్‌కు అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2022లో 14,921మంది, 2023లో 16,563 మంది, 2024లో 22,712మంది దరఖాస్తు చేసుకున్నారు.



డాక్టర్ ఎ.అరుణకుమారి, పీజీఈసెట్ కన్వీనర్

కారులో రూ. 3 లక్షలు చోరీ

బంజారాహిల్స్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): వాలెట్ పార్కింగ్ కారు తీసుకొని అందులో ఉన్న మూడు లక్షల రూపాయలతో పారిపోయాడు ఓ డ్రైవర్. నగరాని కి చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రంగస్వామి రెడ్డి తన స్నేహితుడితో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-44లోని కేఫ్‌కి వెళ్లాడు. కారును అక్కడ ఉన్న వాలెట్ డ్రైవర్‌కి ఇచ్చాడు. కొద్దిసేపటి తర్వాత బయటికొచ్చి చూడగా వాలెట్ డ్రైవర్ కనిపించలేదు. తన కారు వెతుక్కుంటూ పార్కింగ్ లాట్‌లోకి వెళ్లాడు. అక్కడ కారు కనిపించింది. కానీ అందులో ఉండాల్సిన రూ.3లక్షలు కనిపించలేదు. ఆరా తీయగా డ్రైవర్ పేరు రమేష్ అని తెలిసింది. డ్రైవర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ రంగస్వామి రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డైరెక్టర్ల మధ్య చీలిక.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఖైరతాబాద్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): లక్డీకాపూల్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెస్సర్స్ సంస్థలో డైరెక్టర్ల మధ్య విబేధాలతో కార్యాలయాన్ని మూసివేశారు. దీంతో విబేధాలు తారా స్థాయికి చేరుకున్నాయి. దీంతో లలిత్ గుప్తా నేతృత్వంలోని వర్గం సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో రికార్డులను ధ్వంసం చేశారని, అవసరమయ్యే రిజిస్టర్లను కనిపించకుండా చేసి కార్యాలయాన్ని మూసివేశారని, ఈ విషయమై పోలీసులు విచారించి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ లలిత్ గుప్తా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

కుటుంబకలహాలతో మహిళ ఆత్మహత్య

జీడిమెట్ల, జూన్ 8(ఆంధ్రజ్యోతి): కుటుంబకలహాలతో గృహిణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైసమ్మనగర్‌లో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైసమ్మనగర్‌లో నివాసముంటున్న కమ్మరి భవాని (32), భానుచందర్ భార్యాభర్తలు. వీరికి 10 ఏళ్లక్రితం వివాహమైంది. కొంతకాలంగా తరుచూ గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనారోగ్యంతో యాచకురాలి మృతి

అల్లాపూర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): తీవ్రఅనారోగ్యంవల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. అల్లాపూర్ పోలీసుల వివరాల మేరకు.. సయ్యద్ నసీన(34) భర్త సలీం భిక్షాటన చేసుకునేవారు. ఖాజాబాబా దర్గా వద్ద నివాసం ఉన్న ఆమె అనారోగ్యంతో ఉస్మానియా ఆస్పత్రిలో చేరింది. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె గురువారం రాత్రి మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీలో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

టీజీఎస్పీడీసీఎల్‌లో పేరుకుపోతున్న ఫైళ్లు

● ప్రతి పనికి సీఎండీని కలవాలంటున్న ఇన్‌చార్జి డైరెక్టర్లు
● కొత్త డైరెక్టర్ల ఎంపికపై ఉత్కంఠ

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)లో ఇన్‌చార్జి డైరెక్టర్ల తీరుతో ఫైళ్లు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. గత కొన్నిరోజులుగా ఇన్‌చార్జి డైరెక్టర్లు ఆయా విభాగాల్లో ఫైళ్లను పరిశీలించకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏ పనికావాలన్నా డిస్కం సీఎండీని కలవాలని డైరెక్టర్లు చెబుతున్నారని కొంతమంది కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. డిస్కం పరిధిలో గత ప్రభుత్వ హయంలో సుమారు 80కి పైగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పనులు నిలిచిపోవడానికి స్థల వివాదం కారణం కాగా, అధికారులు అన్నింటికీ ఒకటే కారణం చూపి పనులు నిలిపివేశారని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త టెండర్లు పిలవడం లేదని, మెయింటెనెన్స్ పనులకు నిధులు కేటాయించడం లేదని, గ్రేటర్‌లో వందల ప్రాంతాల్లో 11 కేవీ ఫీడర్లు ఓవర్‌లోడ్ కారణంగా సరఫరాలో అంతరాయాలు తలెత్తుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డైరెక్టర్ల పోస్టులకు అశావాహుల ప్రయత్నాలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డిస్కంలో పదేళ్లుగా డైరెక్టర్లుగా కొనసాగిన వారిని తొలగించడంతో పాటు కొత్త డైరెక్టర్ల నియామానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల కోడ్‌తో డైరెక్టర్ల నియామకం ఆలస్యం కావడంతో ఆయా విభాగాల్లో పనిచేస్తున్న వారినే ఇన్‌చార్జి డైరెక్టర్లుగా సీఎండీలు నియమించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో కొత్త డైరెక్టర్ల నియామకాలపై ఉత్కంఠ నెలకొంది. టీజీఎస్పీడీసీఎల్‌లో డైరెక్టర్ల పోస్టులకు ఇప్పటికే కొంతమంది అశావాహులు కాంగ్రెస్ పెద్దలను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. డైరెక్టర్ల నియామకాలకు ఓ ప్రత్యేక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిస్కంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్గి, సీనియర్ ఇంజనీర్లను డైరెక్టర్లుగా నియమించాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఐఏఎస్‌లు సీఎండీలుగా ఉంటూ అవినీతి ఆరోపణలు లేని సీనియర్ ఇంజనీర్లను డైరెక్టర్లుగా నియమిస్తే విద్యుత్ సంస్థల్లో మార్పులు తీసుకువచ్చే అవకాశముంటుందని సీనియర్ రిటైర్డ్ ఇంజనీర్లు సూచిస్తున్నారు.





వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్ రాజు

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యత

రెజిమెంటల్‌బజార్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఏసీపీ, టీటీఐ, బేగంపేట్ శంకర్‌రాజు అన్నారు. శనివారం సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో వైద్య సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, యూనిట్ అడ్మిన్ హరిప్రసాద్, మేనేజర్ వాణి, ఎస్‌ఓ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు అడగొద్దట!

● ఔట్‌సోర్స్ ఏజెన్సీ బెదిరింపులు



గాంధీ ఆస్పత్రి

అడ్డగుట్ట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెండు నెలల నుంచి జీతాలు రాకపోగా పీఎఫ్ చెల్లించడంలేదని ఆరోపిస్తూ గాంధీ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గాంధీలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులకు రెండు నెలల నుంచి జీతాలు రావడంలేదని, సాయిరాం ఏజెన్సీ యజమాని తన కాంట్రాక్ట్ విత్‌డ్రా చేసుకుంటున్నానని, ఎవరు కూడా జీతాలు అడగొద్దని బెదిరిస్తున్నాడని వాపోయారు. ఐదు నెలల నుంచి తమ ఖాతాలో పీఎఫ్ జమ చేయడంలేదని, జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో రిజిస్టర్ ప్రకారం వేతనాలు ఇవ్వమని కోరడం జరిగిందని, కాంట్రాక్టర్ మాత్రం బయోమెట్రిక్ ద్వారానే జీతాలు చెల్లించడం జరిగిందని ఒక్కొక్క కార్మికుడికి రూ.1500 నుంచి రూ.2వేల వరకు జీతం డబ్బులు కట్ చేశారని వాపోయారు. తమ జీతాల కోసం సదరు కంట్రాక్టర్‌కు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వడంలేదని, ఇప్పటి వరకు కూడా ఈ కాంట్రాక్టర్ నుంచి యూనిఫాం ఇవ్వలేదన్నారు. వెంటనే తమ సమస్యల్ని పరిష్కరించి వెంటనే జీతాలు ఇచ్చేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను కోరారు.

అనుమానాస్పద సితిలో వ్యక్తి వ్యక్తి మృతి

అడ్డగుట్ట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రోడ్డు మార్గంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు మృతదేహన్ని మార్చురీకి తరలించారు. గోపాలపురం ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్ నిలయం సమీపంలో ఉన్న ఆలుగడ్డ బావి (రైల్వే బ్రిడ్జి) వద్ద గుర్తుతెలియని 45ఏళ్ల వ్యక్తి రోడ్డుపై చనిపోయి ఉండగా, సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించారు. మృతుడు రైల్వే బ్రిడ్జి నుంచి నడుచుకుంటూ వెళుతూ జారీ పడ్డాడా లేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని గామార్చురీ ధీ మార్చురికి తరలించారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి - మౌలాలి రైల్వే స్టేషన్‌ల మధ్య గుర్తుతెలియని 55 ఏళ్ల వ్యక్తి శనివారం రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. మృతుడి కుడి చేతిపై శ్రీ అని పచ్చబొట్టు ఉందని, నలుపు రంగు చొక్కా, బూడిద రంగు పాయింట్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అశోక్‌నగర్ బ్రిడ్జి నాలాలో గుర్తుతెలియని మృతదేహం

కవాడిగూడ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): అశోక్‌నగర్ బ్రిడ్జినాలాలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు దోమలగూడ పోలీసులు శనివారం తెలిపారు. ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్‌నగర్ బ్రిడ్జి నాలాలో ఓ గుర్తు తెలియని మృతదేహం మురుగు నీటిపై తేలుతున్నట్లు డయల్ 100కు ఫిర్యాదు అందడంతో దోమలగూడ పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహన్ని స్థానికుల సహాయంతో బయటకు తీశారు. చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి సమాచారం తెలియలేదు. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు మృతదేహన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని, ఎరుపు రంగు చెక్స్ చొక్కా, ఖాకీ ప్యాంటు, గోధుమ రంగు బెల్టు, నల్ల గడ్డం, మీసాలు, వెనుక వైపు భుజంపై ఒక పుట్టు మచ్చ, ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

27వేల మంది కార్మికులకు బాండ్ల బకాయిలు చెల్లించాలి

ఆర్టీసీ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు

హైదరాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో 2013 పీఆర్సీ బాండ్స్ బకాయిలు 27వేల మంది కండక్టర్‌లు, గ్యారేజీ సిబ్బందికి తక్షణం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. పదేళ్ల క్రితం కార్మికులు బాండ్స్ రూపంలో దాచుకున్న డబ్బులను చెల్లించకుండా జాప్యం చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. కార్మికుల బాండ్స్ బకాయిల చెల్లింపుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి గత ఫిబ్రవరి 10న ఆర్టీసీ ఎండీకి రూ.280 కోట్ల చెక్కును అందించినప్పటికీ నాలుగు నెలలుగా పెండింగ్‌లో పెట్టారని ఆయన విమర్శించారు. స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమైనందున కార్మికుల కుటుంబాల పిల్లల విద్యా అవసరా[illegible] బాండ్స్ [illegible] చెల్లించేం[illegible] చేయాలని ఆయన [illegible]

రాజీమార్గమే రాజమార్గం



జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పత్రాన్ని అందజేస్తున్న న్యాయమూర్తి శ్రీవాణి

● న్యాయమూర్తి శ్రీవాణి
● సికింద్రాబాద్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్‌కు విశేష స్పందన

అడ్డగుట్ట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): రాజీమార్గమే రాజ మార్గమని సికింద్రాబాద్ సివిల్ కోర్టు 6వ ఎంఎస్‌జే న్యాయమూర్తి శ్రీవాణి అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం సికింద్రాబాద్ సివిల్ కోర్టులో ఏర్పాటుచేసిన లోక్ లోక్‌అదాలత్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కేసుల్లో భారంగా మారిన తరుణంలో అర్జిదారుల కోసమే లోక్‌అదాలత్ అందుబాటులో ఉందని, రాజీ మార్గమే రాజమార్గమన్నారు. ఇద్దరి మధ్య రాజీకి కుదుర్చుకొని కేసులను సత్వరమే పరిష్కారం చేసుకోవాలన్నారు. చాలా రోజుల నుంచి కేసుల్లో సతమతం అవుతున్న కేసులు రాజీకి వచ్చాక రాజీ కుదుర్చుకోవడం వల్ల ఒకరు గెలిచారు, ఒకరు ఓడిపోయారని అనుకోవద్దన్నారు. క్షణికావేశం వల్ల నమోదు అవుతున్న కేసుల్లో అర్జిదారులకు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని కేసుల్లో కోర్టుల్లో తిరిగి సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. లోక్ అదాలత్‌కు కేసులు తీసుకొచ్చిన న్యాయవాదులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 20వ ఎసిఎం న్యాయమూర్తి ఆశాలత మాట్లాడుతూ కోర్టులో ఉన్న ఇరుపక్షాల వారు సమయాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్ కుమార్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కారం చేసుకునేందుకు ముందుకువచ్చి సంతోషం వ్యక్తం చేస్తూ, ఇరుపక్షాలకు లోక్‌అదాలత్‌కు ప్రముఖ పాత్ర పోషించిన న్యాయవాదులకు బార్ అసోసియేషన్ నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో సికింద్రాబాద్ సివిల్ కోర్టు న్యాయమూర్తులు వీరయ్య(ఏసీజే), 11వ ఎస్ఎంఎస్ న్యాయమూర్తి కిరణ్‌కుమార్, 10వ ఎస్ఎంఎస్ న్యాయమూర్తి ప్రశాంతి, 10వ ఏసీఎంఎం న్యాయమూర్తి అరుణ, 22వ ఏసీఎంఎం న్యాయమూర్తి ఆశాలత, బార్ అసోసియేషన్ వసంత కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, స్పోర్ట్స్ కన్వీనర్ నవీన్‌రెడ్డి, మహిళా న్యాయవాదులు పుష్పలత, హిమవర్ష, నాగరాణి, ప్రియాంకలు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక పెండింగ్ కేసులు పరిష్కారం

అడ్డగుట్ట, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం సికింద్రాబాద్ సివిల్ కోర్టులో దీర్ఘకాలిక పెండింగ్ కేసులు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్‌లో సికింద్రాబాద్ కోర్టులో ఎంవీఓపీ 31 కేసులు పరిష్కారం కాగా, 10 ఎసీఎంఎం కోర్టులో 103 కేసులను న్యాయమూర్తి ఎస్.ప్రశాంతి నేతృత్వంలో పరిష్కారం అయ్యాయి. 11వ ఏసీఎంఎం కోర్టులో 630 కేసులను న్యాయమర్తి కే.కిరణ్ కుమార్ పరిష్కారం చేశారు. 18, 19వ ఎసీఎంఎం కోర్టులో 133 కేసులను న్యాయమూర్తి అరుణ పరిష్కారం చేశారు. అదేవిధంగా 20వ ఎసీఎంఎం కోర్టులో 47 కేసులను న్యాయమూర్తి ఆశాలత పరిష్కారం చేశారు. 22వ ఏసీఎంఎం కోర్టులో 13 కేసులను న్యాయమూర్తి కే.ఆశారాణి పరిష్కారం చేశారు. ఈ జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో వివిధ కోర్టుల్లో న్యాయమూర్తులు 1వ అదనపు ఏసీజే న్యాయమూర్తి ఎ.వీరయ్య, 27వ ఏసీజే న్యాయమూర్తి, 3వ సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజ్‌కుమార్, 1వ సివిల్ న్యాయమూర్తి ఎ.నిర్మల పాల్గొని దీర్ఘకాలిక కేసులు పరిష్కారంకావడంతో ఇరుపక్షాల అర్జిదారులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్‌కుమార్, ఉపాధ్యక్షుడు రమణతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.



కోర్టులో లోక్ అదాలత్ కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

టీజీఎస్పీడీసీఎల్‌లో పేరుకుపోతున్న ఫైళ్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)లో ఇన్‌చార్జి డైరెక్టర్ల తీరుతో ఫైళ్లు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. గత కొన్నిరోజులుగా ఇన్‌చార్జి డైరెక్టర్లు ఆయా విభాగాల్లో ఫైళ్లను పరిశీలించకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏ పనికావాలన్నా డిస్కం సీఎండీని కలవాలని డైరెక్టర్లు చెబుతున్నారని కొంతమంది కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. డిస్కం పరిధిలో గత ప్రభుత్వ హయంలో సుమారు 80కి పైగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తే కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పనులు నిలిచిపోవడానికి స్థల వివాదం కారణం కాగా, అధికారులు అన్నింటికీ ఒకటే కారణం చూపి పనులు నిలిపివేశారని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త టెండర్లు పిలవడం లేదని, మెయింటెన్స్ పనులకు నిధులు కేటాయించడం లేదని, గ్రేటర్‌లో వందల ప్రాంతాల్లో 11 కేవీ ఫీడర్లు ఓవర్‌లోడ్ కారణంగా సరఫరాలో అంతరాయాలు తలెత్తుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

డైరెక్టర్ల పోస్టులకు అశావహుల ప్రయత్నాలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డిస్కంలో పదేళ్లుగా డైరెక్టర్లుగా కొనసాగిన వారిని తొలగించడంతో పాటు కొత్త డైరెక్టర్ల నియామానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్నికల కోడ్‌తో డైరెక్టర్ల నియామకం ఆలస్యం కావడంతో ఆయా విభాగాల్లో పనిచేస్తున్న వారినే ఇన్‌చార్జి డైరెక్టర్లుగా సీఎండీలు నియమించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో కొత్త డైరెక్టర్ల నియామకాలపై ఉత్కంఠ నెలకొంది. టీజీఎస్పీడీసీఎల్‌లో డైరెక్టర్ల పోస్టులకు ఇప్పటికే కొంతమంది అశావాహులు కాంగ్రెస్ పెద్దలను కలుస్తూ ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. డైరెక్టర్ల నియామకాలకు ఓ ప్రత్యేక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డిస్కంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్గి, సీనియర్ ఇంజనీర్లను డైరెక్టర్లుగా నియమించాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి

పద్మారావునగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : 'బస్‌స్టాండ్ ఒక చోట ఆపేది మరో చోట అనే శీర్షికతో మే 21 మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో బస్సులు ఎక్కడానికి, అక్రమ పార్కింగుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను సవివరంగా తెలియజేస్తూ వార్త ప్రచురించినప్పటికీ, ఇటు జీహెచ్ఎంసీ అధికారులతో గాని, అటు ఆర్టీసీ అధికారులలో గాని చలనం కనిపించకపోవడం అధికారుల నిర్లక్షానికి అద్దం పడుతోంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించటాని ప్రభుత్వం కృషిచేస్తోందని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నది వాస్తవం. ఇప్పటినైనా ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి,ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించి, సమస్యను పరిష్కరించి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని ప్రజలు కోరుకొంటున్నారు. గాంధీ ఆస్పత్రికి ఎదురుగా గల ఈఎస్సై కార్యాలయం ఎదురుగా, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న ప్రైవేటు వాహనాల అక్రమ పార్కింగు, బస్ షెల్టర్‌లో ప్రైవేటు వాహనాలు, అంబులెన్సులు అక్రమ పార్కింగ్‌పై ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఆర్టీసీ ప్రయాణికుల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుకొంటున్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

కేంద్రమంత్రివర్గంలో 50 శాతం పదవులు బీసీలకు ఇవ్వాలి

● రాష్ట్రం నుంచి ముగ్గురిని తీసుకోవాలి : ఎంపీ ఆర్.కృష్ణయ్య

బర్కత్‌పుర, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఏర్పాటు కానున్న కేంద్రమంత్రివర్గంలో 50 శాతం పదవులు బీసీలకే ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ముగ్గురు బీసీ ఎంపీలను కేంద్రమంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం సంయుక్త ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని, క్రిమిలేయర్‌ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రెండు లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని, స్థానికసంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 56 శాతానికి పెంచాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీల వెంకటేష్, సి.రాజేందర్, జి.అనంతయ్య, నందగోపాల్, వేముల రామకృష్ణ, ఉదయ్‌నేత, జిల్లపల్లి అంజి, మట్ట జయంతిగౌడ్, హరితిలక్‌సింగ్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నుంచి 19వ భారత్ గౌరవ్ రైలు

● సీనియర్ సిటిజన్స్‌తో ప్రారంభించిన అధికారులు



రైల్లోకి ప్రవేశిస్తున్న సీనియర్ సిటిజన్లు దినేష్, సాధన

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): పుణ్యక్షేత్రాల యాత్రకు సికింద్రాబాద్ నుంచి ఐఆర్‌సీటీసీ ఏర్పాటు చేసిన 19వ భారత్ గౌరవ్ రైలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి శనివారం ప్రారంభమైంది. దీనిని ప్రయాణికుల్లో సీనియర్లు దినేష్ చుట్కే(75), సతీమణి సాధనా చుట్కే(63) సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపడంతో భారత్ గౌరవ్ రైలు ప్రయాణం ప్రారంభమైంది. అయోధ్య-కాశీ వెళ్లే ప్రయాణీకుల నుంచి ఈ రైలు ఎంతో ఆదరణ పొందిందని, వంద శాతం పూర్తి ఆక్యుపెన్సీతో బయలుదేరిందని ఐఆర్‌సీటీసీ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ తెలిపారు. దేశంలో ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి భారత్ గౌరవ్ రైళ్లు పెద్దపీట వేస్తున్నాయని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ పేర్కొన్నారు.

వర్షాలతో 14 ఎంయూలు తగ్గిన విద్యుత్ డిమాండ్!

● 86 నుంచి 72 మిలియన్ యూనిట్లకు పడిపోయిన వినియోగం

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): వర్షాలతో గ్రేటర్‌లో రోజు వారీ విద్యుత్ డిమాండ్ 14 మిలియన్ యూనిట్లు తగ్గింది. జూన్ 1వ తేదీన గ్రేటర్‌జోన్‌లో 86 మిలియన్ యూనిట్లుగా నమోదైన విద్యుత్ డిమాండ్ 7 నాటికి 72 మిలియన్ యూనిట్లకు పడిపోయింది. వర్షాల కారణంగా నాలుగురోజులుగా రోజువారీ విద్యుత్ వినియోగం 72-73 మిలియన్ యూనిట్లుగా మాత్రమే నమోదవుతుంది. గ్రేటర్‌లో గత శనివారం(జూన్ 1న) 4,046 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదవగా, శుక్రవారం(జూన్ 7) నాటికి 3,412 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది.

ప్రత్యేక చర్యలు..

భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. సెక్షన్, డివిజన్లలో అదనపు సిబ్బంది నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పాటు 24 గంటలు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసింది. ఫ్యూజ్ ఆఫ్‌కాల్ సిబ్బందితో పాటు ఆపరేషన్ వింగ్ ఏఈ, ఏడీఈ, డీఈలు క్షేత్రస్థాయిలో పర్యటించాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ లైన్లపై చెట్లకొమ్మలు తొలగించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ తీగలు వేస్తున్నారు. విద్యుత్ మరమ్మతులు చేపట్టే సిబ్బంది తప్పనిసరిగా భద్రత సూత్రాలు పాటించాలని, అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహించాలంటూ ఇప్పటికే టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీ అధికారులను ఆదేశించారు.

రివార్డు, గిఫ్ట్ కూపన్‌ల పేరుతో సైబర్ వల

● ఏపీకే ఫైల్, సందేశం పంపి నగదు దోపిడీ

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి చైతన్యకు స్టేట్ బ్యాంక్ పేరుతో వాట్సాప్‌లో ఓ సందేశం వచ్చింది. మీ బ్యాంక్ ఖాతాకు ఎస్‌బీఐ రివార్డు రూ. 7,250 యాక్టివేట్ అయిందని, ఈ రోజుతో దాని కాలపరిమితి ముగుస్తుందని మెసేజ్ వచ్చింది. రివార్డు కావాలంటే కింద పంపిన లింక్ ద్వారా ఎస్‌బీ రివార్డు యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని, క్లెయిమ్ చేసుకుంటే మీ ఖాతాలో డబ్బు జమ అవుతాయని సందేశంలో ఉంది. తన నెంబర్‌తోపాటు, స్నేహితులు, సహోద్యోగులు ఉన్న వాట్సాప్ గ్రూపులో కూడా ఇదే మెసేజ్ రావడంతో కొంతమేరకు నమ్మకం వచ్చింది.

స్నేహితుడు కూడా ఇదే మెసేజ్ పంపడం, మెసేజ్ వచ్చిన నెంబర్ డీపీలో బ్యాంక్ లోగో ఉండడం, చాలాకాలంగా ఎస్‌బీఐ ఖాతా ఉండడంతో రివార్డు నిజమని భావించిన చైతన్య ఏపీకే లింక్‌ను ఓపెన్ చేశాడు. ఎస్‌బీఐని పోలిన వెబ్‌సైట్ (ఎస్‌బీఐ రివార్డ్స్) ఓపెన్ కావడంతో, ఖాతా వివరాలు, కార్డు, సీవీవీ వివరాలు నమోదు చేశాడు. కొంతసేపటికి బ్యాంక్ ఖాతా నుంచి డబ్బు విత్‌డ్రా అయినట్లు సందేశాలు రావడంతో మోసపోయానని గ్రహించి, సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన, ఎస్‌బీఐ రివార్డు పేరుతో సందేశం, ఏపీకే ఫైల్

సమాచారం చోరీ..

ఓటీపీ, ఓఎల్ఎక్స్ మోసాలపై అవగాహన పెరడగంతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో ముందుకు వెళ్తున్నారు. ప్రముఖ బ్యాంక్‌లు, సంస్థలు, ఈ కామర్స్ సైట్ల పేర్లను దీనికోసం వాడుతున్నారు. సిమ్‌లను సేకరించి, వాటికి ప్రముఖ సంస్థలు, బ్యాంక్‌ల లోగోలు, పేర్లు తగిలిస్తున్నారు. పలువురికి రివార్డు, ఆఫర్ కూపన్‌ల పేరుతో లింక్‌లను పంపుతున్నారు. లింక్ ఓపెన్ చేస్తే, దాని ద్వారా ఫోన్‌ను హ్యాక్ చేయడంతోపాటు సమాచారాన్ని కూడా తస్కరిస్తున్నారు. సందేశాలు ఎక్కువ మందికి వెళ్లేలా పలు వాట్సాప్, టెలిగ్రాం గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. ఇది నిజమా? కాదా? అని కూడా నిర్ధారించకుండా కొంతమంది తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు ఇదే సందేశాన్ని ఫార్వర్డ్ చేస్తున్నారు. పంపింది స్నేహితుడే కదా అని, ఓపెన్ చేసిన వారు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతున్నారు. ఫోన్‌లో ఉన్న సమాచారాన్ని సేకరించిన సైబర్ నేరగాళ్లు, ఖాతా వివరాలు సేకరించి డబ్బు కాజేయడంతోపాటు, సమాచారం, వీడియోలు, ఫొటోలు సేకరించి వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సందేశాలను వెంటనే డిలీట్ చేయాలని సైబర్ క్రైం అధికారులు, నిపుణులు సూచిస్తున్నారు.



విజయోత్సవ యాత్రలో మైనంపల్లి హన్మంతరావు,ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో అల్లాడి గౌరిశంకర్,బాబురావు,నందికంటి రవి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ విజయోత్సవ యాత్ర

రెజిమెంటల్‌బజార్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీగణేష్ విజయోత్సవ యాత్ర నిర్వహించారు. శనివారం మోండా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరిశంకర్, బాబురావు, నందికంటి రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయయాత్రకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెజిమెంటల్‌బజార్ గండిమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ఊరేగింపుగా ప్రచారం రథంపై తిరుగుతూ విజయసంకేతం చూపుతూ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా కళాకారుల, కోలాటం, బోనాలు, డప్పు కళాకారుల నృత్యాలుఆకట్టుకున్నాయి.

సంబరాల్లో పార్టీ శ్రేణులు

మారేడుపల్లి జూన్ 8 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో శ్రీగణేశ్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం మోండా డివిజన్ పరిధిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈస్ట్ మారేడుపల్లి, అంబేద్కర్ నగర్ బస్తీ, వడ్డెర బస్తీ ఓల్డ్ మారేడుపల్లి ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయోత్సవ ర్యాలీలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు సీ.సంతోష్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీగణేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ సంతోష్ యాదవ్, మోండా డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు ధనలక్ష్మి నాయకులు బద్రీనాథ్ యాదవ్, నాగేశ్ యాదవ్, బాబురావు పలువురు పాల్గొన్నారు.

రేపటి నుంచి 13వరకు పీజీఈసెట్ పరీక్షలు

ఒక్కనిమిషం లేటైనా అనుమతి ఉండదు

హైదరాబాద్ సిటీ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీఈసెట్) పరీక్షలు ఈ నెల 10వ తేదీ నుంచి 13 వరకు జరగనున్నాయి. ఈ సెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించే ప్రసక్తేలేదని సెట్ కన్వీనర్ డాక్టర్ ఎ.అరుణకుమారి తెలిపారు. పీజీఈసెట్ పరీక్షలు ప్రతిరోజూ సెషన్1లో ఉదయం 10గంటలకు, సెషన్ 2లో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమవుతాయని, పరీక్ష సమయం కంటే గంటన్నర ముందుగానే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పీజీఈసెట్‌కు 22,712 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో హైదరాబాద్ జోన్ నుంచి 18,300 మంది, వరంగల్ జోన్ నుంచి 4,412 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణేతర అభ్యర్థులు 1,145మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 556 మంది ఆంధ్ర, 257మంది రాయలసీమకు చెందిన వారుండగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 332మంది ఉన్నట్లు కన్వీనర్ తెలిపారు. గత మూడేళ్లగా పీజీఈసెట్‌కు అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2022లో 14,921మంది, 2023లో 16,563 మంది, 2024లో 22,712మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఢిల్లీ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది

● మీ ఆస్తులు జప్తు చేస్తామని వీడియోకాల్‌లో బెదిరించి..
● రూ. 4.15లక్షలు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 8(ఆంధ్రజ్యోతి): మీ పేరుతో నకిలీ క్రెడిట్ కార్డులు, నకిలీ పాస్‌పోర్టులు, డ్రగ్స్ పార్శిల్స్ విదేశాలకు వెళ్తుండగా పట్టుబడ్డాయి. కస్టమ్స్ అధికారుల ఫిర్యాదు మేరకు మీ మీద సీబీఐలో కేసు నమోదయింది., మిమ్మల్ని అరెస్టు చేయాల్సిందిగా ఢిల్లీ కోర్టు నుంచి వారెంట్ జారీ అయిందంటూ బెదిరించిన సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన వ్యక్తి నుంచి రూ. 4.15లక్షలు కొల్లగొట్టారు. ఆ తర్వాత తేరుకున్న బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన 55 ఏళ్ల వ్యక్తికి ఇటీవల రాత్రి వాట్సాప్ వీడియోకాల్ వచ్చింది. సీబీఐ నుంచి మాట్లాడుతున్నామని నమ్మించిన కేటుగాళ్లు.. కాల్ రికార్డు చేయబడుతుందని, ఎవరికీ చెప్పొద్దని ముందుగానే బాధితున్ని హెచ్చరించారు. అనంతరం అసలు విషయం చెప్పారు. మీ పేరుతో విదేశాలకు వెళ్తున్న పార్శిల్‌లో నకిలీ క్రెడిట్ కార్డులు, నకిలీ పాస్‌పోర్టులు, డ్రగ్స్ ఉన్నాయి. విచారణలో మీ ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ లింకైనట్లు తేలింది. దాంతో మిమ్మల్ని అరెస్టు చేయాలని ఢిల్లీ కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసిందని లేఖను చూపించారు. అనంతరం కేసు సీబీఐకి వచ్చిందని భయపెట్టారు. మిమ్మల్ని అరెస్టు చేయకుండా ఉండాలన్నా, కేసులో మీకు హెల్ప్ చేయాలన్నా కొంతమొత్తంలో డబ్బులు చెల్లించాలి. మీ ప్రమేయం లేదని తేలితే.. మీ డబ్బులు తిరిగి ఇస్తారు అని నమ్మించారు. రాత్రికి రాత్రే బాధితున్ని భయపెట్టి రూ. 4.15లక్షలు కొల్లగొట్టారు. మరుసటి రోజు షాక్ నుంచి తేరుకున్న బాధితుడు ఇదంతా మోసమని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సైబర్ క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేడిబావి క్రీడా మైదానంలో మొక్కలు నాటిన స్వయంసేవక్ సభ్యులు

బౌద్ధనగర్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటడం వలన పర్యావరణంను పరిరక్షించుకోవచ్చునని స్వయంసేవక్ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం సీతాఫల్‌మండి డివిజన్‌లో మేడిబావి క్రీడామైదానంలో వారు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవక్ సభ్యులు కుర్తాకుల సుధాకర్, ఎం.శశాంక్, దాచేపల్లి శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, పంకజ్, శర్మ, సురేందర్, సుబ్బారాజు, సత్యనారాయణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వారాసిగూడలో భారీ వర్షం

బౌద్ధనగర్, జూన్ 8(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వారాసిగూడ పోచమ్మ దేవాలయం వీధిలో గత ఆరునెలల కిందట మరమ్మతుల పేరిట రోడ్డును తవ్వి వదిలివేశారు. కురిసిన భారీ వర్షంతో గుంతల్లో వర్షపునీరు చేరి పాదచారులు, వాహనాదారులకు ఆటంకం కలిగించాయి. రోడ్లపై నిలిచిన వర్షపునీటితో పలు ఇబ్బందులు పడుతున్నామని, నూతన రోడ్డును నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదుచేసిన పట్టించుకోవటంలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్.నారాయణనగర్, న్యూఅశోక్‌నగర్, పుల్లయ్యబావి, సీతాఫల్‌మండి డివిజన్‌లలో బ్రాహ్మణబస్తీ, శ్రీనివాసనగర్‌కాలనీ, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు చేరింది.

ఈనాడు సంస్థల అధిపతి రామోజీరావుకు నివాళి

సికింద్రాబాద్, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): జర్నలిజంతో సమాజంలో గుణాత్మక మార్పులు తీసుకురావడానికి నిరంతరం శ్రమించిన ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి రామోజీరావు మృతి పట్ల పలువురు తమ సంతాపం తెలిపారు. రామోజీ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి, అంచెలంచెలుగా ఎదిగి, ఒక మీడియా దిగ్గజాన్ని సృష్టించిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. దినపత్రికలను తెలుగువారికి చదవడం అలవాటు చేసిన ఘనత రామోజీరావుదేనని పేర్కొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ రామోజీరావుకు నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బౌద్ధనగర్: రామోజీరావు అకాల మరణం తెలుగు రాష్ట్రాలతో పాటు విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తీరనిలోటని సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.

చిలకలగూడ: పత్రికా రంగానికి వన్నె తెచ్చిన రామోజీరావు మృతి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర, టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ర్యాల మహేందర్ యాదవ్ తెలిపారు.